ESTD: 1930

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 26 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 53 |
| --- | --- | --- |

అంటిపెట్టుకొని వుండాలనే కక్ష్యంకలవారు కాదనేది అందరూ ఎరిగినసత్యం. అది 29 తేది విజయవాడ రాష్ట్ర కాంగ్రెసు వర్కింగు సమావేశ సందర్భంలో రుజువైందికూడా. అలాంటప్పుడు ఆయన ఏవిధంగా తిరుగు బాటుదారుడని సంజీవరెడ్డిగారు అనుకు న్నారో ఆశ్చర్యంగావుంది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికకు సమావేశమై, ఎన్నిక జరగకుండా వాయిదా వేసుకున్న వుదంతం యిప్పుడు మన రాష్ట్రానికి గానే కనబడుతు న్నది. దీనివల్ల బయటివారిదృష్టిలో ఎంత నవ్వులపాటుగా వుంటుందనే తెలివికూడా వీరికి లోపించిందా కాలోయి! హైదరాబాద్,



# రాష్ట్రంలో కాంగ్రెస్‌ను పునరుజ్జీవింపజేసిన, ప్రజాస్వామ్య వర్గాలను సంఘటితపరచిన గోపాలరెడ్డిగారిని వెన్నుపోటు పొడవడమా?

ఎన్నికలరంగం సిద్ధమైన యీ సమయంలో, కమ్యూనిస్టులు మహోద్ధృతంగా పోట్లాడుతున్న యీ తరుణంలో, నిరంతరకృషిఫలితంగా ఐక్యఘటన నిచ్చుటకు ప్రజాస్వామ్య పక్షాలు సమైక్యమైన వేళ, రాష్ట్ర కాంగ్రెసు నాయకులమధ్య తీవ్ర విభేదాలున్నవని చాటడం రాష్ట్రానికి దురదృష్టం. సంకుచిత దృక్పథం, బాధ్యతా రహిత ప్రవర్తన తమలో వున్నదని యీ నాయకులు మరోసారి వెల్లడిచేసుకున్నారు.

ఏకంకావలసివున్న ప్రజాస్వామ్య పక్షాలను ఏక త్రాటి మీదకు చేర్చిన అపూర్వసంఘటన గోపాల రెడ్డిగారు సృష్టించగలిగారు. రాష్ట్రశ్రేయస్సు, దేశక్షేమము, సంస్థ అభివృద్ధి దృష్టిలోవున్న ఏ కాంగ్రెసువాదిగాని, ఏ ప్రజాస్వామ్య వ్యక్తి గాని గోపాలరెడ్డిగారిని అఖండంగా గౌరవించ వలసింది. కాని అలాంటిదిపోయి, గోపాలరెడ్డి గారికే వెన్నుపోటు పొడవ ప్రయత్నించడం సంజీవరెడ్డిలాంటి వ్యక్తులకు చెల్లిపోయిందిగాని, మరెవ్వరూ యీ పనికి ఒడిగట్టలేరు.

మైనారిటీలలో వరే పోటీజరిగివుంటే ఫలితం తేలిపోయివుండేది. గోపాలరెడ్డిగారు దానికి అంగీకరించలేదు. అదేగాక సమావేశానికి వచ్చిన 136 మంది సభ్యులలో కనుక 36మందికంటే ఎక్కువకేరని తెలిసి అల్లూరు సత్యనారా యణరాజును పోటీపెట్టుటకు సిద్ధపడ్డ సంజీవరెడ్డిగారు చల్లబడిపోయింది. ఏమైతే నంగా ఎన్నిక జరపరాదని, తీరం తే వాయిదా వేసుకోమని లాల్ బహదూర్ శాస్త్రి ఆదేశించివున్నందువల్ల, కనుకబలం లేనం

# నగ్నంగా బయటపడ్డ సంజీవరెడ్డి మహాతత్వం

# ఇకనైనా విభేదాలుమరచి కాంగ్రెస్ విజయానికి పూనుకోవలెను

సంజీవరెడ్డిగారిలో దాగివున్న మహాతత్వం, అధికారపిపాస యీనాడు నగ్నంగా బయట పడింది. యింతవరకు యితర పక్షాలపట్ల యీ నాయకుడు పార్టీగా వ్యవహరిస్తున్నా అం తగా తెలుసుకోలేకపోయారు. నేడు స్వపక్షం లోనే గోరం ప్రత్యర్థికి స్పష్టంగా వెల్లడైంది. ఈ మహాతత్వం యిప్పుడు కాకుండా మరొక సమయంలో ప్రదర్శితమై వుంటే యెవ్వరూ యింత బాధపడేవారుకారు. కాని క్లిష్టమైన యెన్నికల సమయంలో యీ ఘాతుకానికి పూనుకోడం తీరని వ్యధను కల్గిస్తున్నది



మువల్ల, ప్రకాశం ప్రభృతులుగూడా గోపాల రెడ్డిగారినే బలపరుస్తున్నందువల్ల అధ్యక్ష ఎన్ని కను మూడునెలలు వాయిదా వేయాలని సంజీవ రెడ్డిగారు తీర్మానం ప్రతిపాదించడం, అల్లూరు వారు బలపరచడం జరిగింది. దీనితో తాత్కా లికంగా యీ విభేదాలు మరింత పెద్దవి కాకుండా సమసిపోయినవి.

*

● కొరత 12 పేజీలలో

*

# విజయవాడలో జరిగిన కుట్ర!

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులై సంవత్సరం కాలేదు. కాని యీ వ్యవధిలోనే రాష్ట్రంలో కాంగ్రె సును చైతన్యవంతమైన సంస్థగా చేయగలిగారు. ప్రతిజిల్లా సంచరించి, కాంగ్రెసు వాదులలో ఉత్సాహం రేకెత్తించి సంస్థను పునరుజ్జీవింప జేశారు. దాదాపు నాలుగుసంవత్సరాలు అధ్య క్షులుగా వున్నా సంజీవరెడ్డిగారు కరవు ప్రాంతాలలో తప్ప పార్టీ ప్రచారంకొరకు జిల్లాలలో సంచరించిన సాదృశ్యం కనుపించదు. అందువల్లనే కాంగ్రెసు పేరే మరచిపోయేస్థితి ఆంధ్రదేశంలో కలిగింది. ఆలోపాన్ని సంవత్స రములోపుగనే గోపాలరెడ్డిగారు తీర్చగలగ డము విశేషం. అదేగాదు, ఏ పరిస్థితుల్లోగూడ

ఎన్నికలలో పోటీకిసిద్ధపడి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికకావడానికి కార్యవర్గసమావేశంలో సంజీవరెడ్డి ఆక్షేపించా డట. కాని తాను అధ్యక్షుడుగావుండి కార్ పొరేషన్లో పోటీచేసిన విషయం సంజీవరెడ్డిగారు మరచిపోయారేమో! కాంగ్రెస్ తనఅధ్యక్షత్వాన గత ఎన్నికలలో పరాజయమైందని విరక్తులలో రాజీనామాయిచ్చి, తిరిగా విజయవాడలో ఎన్నికచేస్తేనే సిద్ధమైన సంజీవరెడ్డిగారి త్యాగం ప్రజలు మరచిపోలేదు. గోపాలరెడ్డి గారిని ఆక్షేపించుటకు వేరే కారణం దొరకక యిదితెచ్చారుగాని వేరేగాదు.

*

గోపాలరెడ్డిగారు పోటీలేని తలవని పదవికి

కవిరాజ్ యన్. యన్. సేన్‌గారి మందులు

● ప్రసూతారిష్ట:-
గర్భిణీస్త్రీలకు, బాలింతలకు గొప్ప టానిక్కు. జీర్ణశక్తి, బలము నిచ్చి మామూలు ఆరోగ్యమును చేకూర్చును. సీసా రు. 1—8—0

● కస్తూరి కల్పరసాయన:-
హృదయము నాడి మందగించిన భయోత్పాతక పరిస్థితులలో హృదయము మరల పనిజేయుటకు తోడ్పడును. ప్రమాదమైన జబ్బులలో పడిపోతున్న ప్రాణమును పైకి లేవదీయును. సీసా రు. 1—8—0

● కర్పూరారిష్ట:-
కలరాకు, జిగట విరేచనాలకు అత్యుత్తమమైన ఔషధము. తక్షణం రోగమును అపి ఆరోగ్యమును శీఘ్రముగ చేకూర్చును. సీసా రు. 1—0—0

● సిద్ధమకరధ్వజ:-
దేహ ఆరోగ్యాన్ని తిరిగి మంచి స్థితికి తీసుకవచ్చుటకు గొప్ప శక్తిగల టానిక్కు. నరములకు పటుత్వమిచ్చి బుద్ధి బలహీనతను పోగొట్టుటలో మామూలు మకరధ్వజ కన్న శీఘ్రముగ పనిజేయును. తులం రు. 80/- వారంమందు రు. 3—0—0

కవిరాజ్ యన్. యన్. సేన్ & కంపెనీ లిమిటెడ్—కలకత్తా.

వారు తయారుచేసిన మందులు ఉత్తమ తరగతికి చెందినవి.

సి. ఆర్. గోపాల్ బ్రదర్స్ - ట్రంకురోడ్డు - నెల్లూరు వారి వద్దగూడా పై మందులు దొరకును.

## నెల్లూరు డెల్టాలోని రెండులక్షల ఎకరాలకు నీరుఅందాలంటే

# సోమశిలవద్ద రిజర్వాయరునిర్మించడమవసరం!

## కడప-కర్నూలుకాలువ నెల్లూరుకువుపయోగంలేదని శ్రీ రామచంద్రారెడ్డి

కడప - కర్నూలు కాలువను విస్తృతపరచినా దానివల్ల నెల్లూరుజిల్లాకు అంత వుపయోగముండదని, నెల్లూరు డెల్టాలోని రెండు లక్షల ఎకరాలకు నీరు అందాలంటే, పదికోట్ల రూపాయల ఖర్చుతో సాధ్యమయ్యే సోమశిలప్రాజెక్టును నిర్మించడం అవసరమని, నందికొండ కుడికాల్వ వుపయోగం సందేహంకాబట్టి సోమశిల నిర్మాణఖర్చును కుడికాల్వ అంచనాలో తగ్గించవచ్చునని శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు ఇటీవల పార్లమెంటులో వుద్ఘాటించారు. వారి వుపన్యాస పాఠాన్ని దిగువ యిస్తున్నాము. —సం. జ. రై.

### పార్లమెంటులో శ్రీ బెజవాడ రామచంద్రా రెడ్డిగారి వుపన్యాసం

కడప ప్రాంతాలలో నీటి వనరుల కొరత్వాన్ని కల్పించి అధికోత్పత్తికై పెద్ద మొత్తాల ద్రవ్యాన్ని వెచ్చించుచున్నందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను అభినందిస్తున్నాను. కొన్ని స్కీముల విషయంలో ముందు జాగ్రత్త తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి సలహా నొసంగుచున్నాను.

### కె. సి. కాలువ నెల్లూరుకు వుపయోగమా?

ఒక కోటి 12 లక్షల వ్యయంతో మరమ్మతు చేయ సంకల్పించిన కర్నూలు-కడప కాలువను రీ మాడల్ చేయుటకు 3 లక్షల రూపాయల సప్లిమెంటరీ గ్రాంటు కోరబడియున్నది. ఈ కాలువను రీ మాడల్ చేసేవిషయమై చాల దూరదృష్టితో ఆలోచించవలసివుంది. కావున యీ విషయములో ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలన సాగించవలసియుంటుంది నెల్లూరుజిల్లాకు రెండు కాలువల (కనుపూరు కాల్వ, కావలి కాల్వ) ద్వారా నీరు సరఫరా కావించు నిమిత్తం మూడుకోట్ల రూపాయల వ్యయంతో కె. సి. కాలువను రీ మాడల్ చేయాలని ఫ్లోప్లాన్ కమిటీ సూచించింది అని భావిస్తున్నాను. ఇక్కడున్న విధంగా కర్నూలు-కడప కాలువ గాని సుంకేసుల ఆనకట్ట కెపాసిటీగాని 1500 ల క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యం కలిగివుంది. దానిని 3 వేల నుండి 6 వేల క్యూ సెక్కులకు పెంచి 6 కోట్ల రూపాయలు ఖర్చుచేయదలచిన ఉద్దేశ్యమున్నచో దానిసాధ్యాసాధ్యములను అతి జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది. ఈవిషయమై విభేదాభిప్రాయాలు, విభిన్న అంచనాలు వున్నాయి. 6 వేల క్యూ సెక్కుల నీటిని సరఫరా చేయు వట్లుగా కాలువను రీమాడల్ చేయడం సాధ్యం కాదని చీఫ్ ఇంజనీయర్ అభిప్రాయ పడుచున్నారు. కాని కేంద్రప్రభుత్వం ఈ కాలువకు సంబంధించిన వివరాలను పూర్తిగా జాగ్రత్తగా పరిశీలన జరపకుండానే కాలువ ప్రవాహమును 6 వేల క్యూసెక్కులకు పెంచగలమని భావిస్తున్నట్లున్నది. కాలువను రీ మాడల్ చేయడమేకాదు, యీ కాలువకు సంబంధించిన వంతెనలు, అక్విడెక్టులనుకూడ రీ మాడల్ చేయవలసివుంటుంది. అక్కడ ధాన్యం పండించడం వంటి ఆధారాలు ప్రధానంగా లేనందువల్ల కడప-కర్నూలు కాలువక్రింద లక్ష యెకరాలు మాత్రమే నీటి వనరులుగల సాగుబడి భూమి వుంది. కాని యిటీవల ధాన్యం పండించడం కొంత అలవాటైనందున ఆ కాలువ ఆయకట్టు భూమి అంతా సాగుబడి కానుంది. నెల్లూరు జిల్లాలోకూడ మరికొన్ని ప్రాంతాలకు యీ కాలువ వుపయోగపడాలంటే పరిశీలించవలసి యున్న అంచనాలనుబట్టి 6 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.

### దీనికంటే సోమసిల ప్రాజెక్టు వల్లనే నెల్లూరుజిల్లాకు ఎక్కువ లాభం

కడప-కర్నూలు కాలువకు 6 కోట్ల రూపాయలు ఖర్చుచేసేకంటే—బహుశా కొంత కాలానికి యీ మొత్తం 8 కోట్లయినా కావచ్చు—నెల్లూరుజిల్లాలో ప్రవేశించేచోట (సోమశిల వద్ద) పెన్నానదిపై పెద్దదైన రిజర్వాయర్ నిర్మించే అవకాశాన్ని పరిశీలించాలనేదే నా సూచన. ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేది పైన సూచించిన ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలన జరిపియున్నారు. యీ ప్రాజెక్టుయొక్క సాధ్యతను, ఉపయోగమును గురించి శ్రీ త్రివేది సంతృప్తి చెందియున్నారని తెలిసింది. ఈ రిజర్వాయర్, ఆనకట్ట నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు చాలును. అలాంటప్పుడు, కె. సి. కాలువను అభివృద్ధి చేయకుండా మిగిల్చిన మొత్తాన్ని సోమశిలవద్ద రిజర్వాయరుకు, దాని నిర్మాణానికి ఉపయోగించుకోవచ్చును. యిది 10 కోట్ల రూపాయలకన్న మించదు.

### నందికొండవల్ల నెల్లూరుజిల్లాకు ఆశించినంత ఫలితం కలుగదు

పెన్నానదిలో కలిసే నందికొండ కుడి కాలువ పొడవు 276 మైళ్ళు. పెన్నానదికి యిన్ని మైళ్ళుదూరంవున్న నీళ్లు అర్ధముగా వుంటూవున్న మాగాణిభూమికి నందికొండ కుడి కాలువ నీరు అందించడం పూర్తిగా అనుమానాస్పదం. నంది కొండ ప్రాజెక్టు నుండి కుడి కాల్వద్వారా నెల్లూరుజిల్లాకు 20 వేల క్యూ సెక్కుల నీరు అందుబాటు కాకపోవు సాధ్యతయూ అనునది సందేహాంగావుంది. కాబట్టి యీ క్రొత్త ప్రాజెక్టు—సోమసిల ప్రాజెక్టును—కట్టి 10 లక్షలఎకరాలకు నీరందించవచ్చును. నందికొండ కాలువక్రింద సాగవుతాయనుకున్న భూములలో కొంత భాగం యీ ప్రాజెక్టువల్ల లాభపడుతుంది. నంది కొండ కుడికాలువ అంచనాలో ఆ భూమూ (సోమసిల ప్రాజెక్టు వల్ల పెన్నా క్రిందనే లాభించే భూముల విస్తీర్ణం భాగం) తీసివేసి సోమసిల ప్రాజెక్టు దాని కాలువల అంచనాకు మరలించుకోవచ్చు.

కె. సి. కాలువను అభివృద్ధి చేయడంలేక రీ మాడల్ చేసే వుద్దేశ్యం నెల్లూరు జిల్లాలో రెండు కాలువలు—ఒకటి కావలి, రెండవది కనుపూరు కాలువలకు—నీరుసరఫరా చేయడానికే. దురదృష్టవశాత్తు, నందికొండ ప్రాజెక్టు తలపెట్టుకార్యాచే పెన్నానదిపై కట్టబడి వున్న సంగం ఆనకట్టనుండి యీ రెండు కాలువలు ప్రవ్యాలని ఉద్దేశించబడింది. కాని సంగంవద్ద నీరు నిల్వచేయడం చాల కష్టమేగాక, దానిపై ఆధారపడదానికికూడవీల్లేదు నైనంచిపడవంగా నీరుతీసుకవస్తేకవు, కర్నూలు-కడప కాలువను ఎంత అభివృద్ధి చేసినప్పటికీ, యీ రెండు కాలువలు వుపయోగపడవు.

### సోమశిల ప్రాజెక్టు అవశ్యకత

కర్నూలు - కడప కాలువను రీమాడల్ చేసినందువల్ల మన మాశించినంతగా లాభం లేదని తెలిసినందున నేను చెప్పుచున్నాను. కేంద్రప్రభుత్వం యిది సాధ్యమని భావిస్తే అందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తే యిది నెల్లూరుజిల్లా ప్రజలకు లాభించకపోగా రాజకీయంగా కష్టం కలిగినట్లవుతుందని భావిస్తున్నాను.

నెల్లూరు డెల్టాలోని రెండులక్షల ఎకరాలకు నీరు సక్రమంగా అందాలంటే సోమశిల ప్రాజెక్టు అత్యవసరం. డెల్టాభూములకు నంది కొండ కుడికాలువ సక్రమంగా నీరు అందించగలదని చెప్పజాలము. దానిపై ఆధారపడటానికి వీల్లేదు. నందికొండ ప్రాజెక్టు కాలువపై ఆధారపడకుండా నెల్లూరుజిల్లాలో 10 లక్షల

● కొరకు 10 పేజీలో



విజయావారి "మిస్సమ్మ"లో ఆనందాతిశయంలో వున్న సావిత్రి, ఆఆనందాన్ని పంచుకుంటున్న యన్. టి. రామారావు




కామినియా నూనె

[రిజస్టర్డు]

చాలకాలంగా మీకు ప్రియమైనది.

వెంట్రుకలు రాలటను ఆపి బాగుగ పెంచును. వెంట్రుకల మొదళ్ల మీద పనిచేసి వానిని ఆరోగ్యవంతముగా - నల్లగా ఉంచును మెదడును చల్లగానుంచి చేయదీర్చును.

* * *

రెండు అణాల పోస్టుస్టాంపులు పంపిన కాలెండరు పంపబడును.

ANGLO INDIAN DRUG & CHEMICAL Co.,
285, Jumma Masjid - P. O. Box 2082, BOMBAY-2.

Distributors for Andhra State :- Messrs. Vijaya Agencies, Nandipativari Street, Vijayawada. 1-

# పార్టీజండానుండి నక్షత్రాన్ని తొలగించినంతనే కమ్యూనిస్టులు జాతీయవాదులౌతారా?

## దరిద్రం, ఆకలి- అధికారం చేపట్టడానికి కమ్యూనిస్టుల ఆటవస్తువులు

ఇండియన్ కమ్యూనిస్టులు ఇతరదేశాలలో కమ్యూనిస్టులవలెనే, ఒక పరదేశానికి మానసిక భావదాస్యులై వున్నారని, అందువల్ల ఆ దేశ ప్రయోజనాలకే వారు వుపయోగపడతారని, వారికి కావలసిన విధానం, దేశభక్తి లేదని, విదేశాలపై ఆధారపడి, ఆదేశాలకొరకు ఎదురు చూస్తుంటారని, వారి శరీరం యీదేశంలో, బుద్ధి మరోచోట అని, వారి విశ్వాసాలన్నీ పరదేశంలో వుద్భవించినట్టి వని, కమ్యూనిస్టు విధానం కరచు మాటలుకుండినా, వారి ఆలోచనంతా విదేశాలనుండి కాని తెచ్చుకొన్నదని, ఇండియాలో ఏమంచి కార్యం జరిగినా విరసిస్తూ, రష్యాదాని ఉపగ్రహరాజ్యాలలో జరిగినదానిని గురించే గొప్పగా పొగడడంలో అర్థంలేకపోలేదని, ఇంతెందుకు మన కమ్యూనిస్టులు రష్యన్లవలె భావించుకుంటారని ప్రధాని నెహ్రూ యిటీవల చేసిన హెచ్చరికపై ఇండియా కమ్యూనిస్టు నాయకులకు గంగవెర్రి ఎత్తింది. అజయఘోషు, సుందరయ్యలు వీధినపడి, ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ విదేశీ ఆజ్ఞలకు లొంగి వుండలేదని, తమకు విదేశాలతో సంబంధాలులేవని, తమ దేశభక్తిని తమ గతచరిత్రను చాటుకోవడం ప్రారంభించారు.

కత్తి సుత్తి పంచకోణాల నక్షత్రంగల రష్యా జెండాను తమపార్టీ జెండాగా చేసుకొన్నారని, మన జాతీయజెండా ఎడ కమ్యూనిస్టులకు భక్తిలేదని, దానినిబట్టి వారికి ఇండియా అన్నా, ఇండియా సమస్యలన్నా ఒక నిర్దుష్టమైన అభిప్రాయం లేదని, కమ్యూనిస్టు విధానాన్ననుసరిస్తే దేశం వినాశం పొందుతుందని ప్రధాని నెహ్రూ హెచ్చరిక చేసినతర్వాత తాము జాతీయతత్వ వాదులమని రుజువుచేసుకొనేందుకు కాబోలు, తమ పార్టీ జెండానుండి నక్షత్రాన్ని తొలగించారు. నక్షత్రాన్ని తొలగించినంత మాత్రాన కమ్యూనిస్టు పార్టీ విజాతీసంస్థ కాకుండాపోయిందా? అన్నది మనం పరిశీలించ వలసివుంది.

వివిధ దశలలో కమ్యూనిస్టు విధానాలను సంబంధించిన కమ్యూనిస్టు పార్టీ డాక్యుమెంట్లు

### వారి రికార్డులే బయటపెడుతున్న సత్యాలు

నుండి ఏర్చికూర్చిన యీ క్రిందిభాగాలే కమ్యూనిస్టు నాయకులు చెప్పేవి పచ్చి అబద్ధాలని స్పష్టం చేస్తాయి. ఇతర దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలవలెనే ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ కూడా రష్యా విదేశీనీతికి అనుగుణ్యంగా వుపయోగించుకొనే ఒకవిదేశీరాజ్యంయొక్క కాలిపుగా పని చేస్తున్నదని యీ క్రింది అంశాలు స్పష్టంగా రుజువుచేస్తాయి.

ప్రతి పార్టీ సభ్యుడు, పార్టీకమిటీ విధిగా నిర్వర్తింపవలసిన విధులను వివరిస్తూ "పార్టీ నిర్మాణసూత్రాలు" అన్న భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుల గైడ్ పుస్తకములో యీవిధంగా చెప్పబడ్డది:

● పైపార్టీ కమిటీలనిర్ణయాలను క్రింది కమిటీలు విధిగా అంగీకరించాలి. ఖండితంగా పార్టీ క్రమశిక్షణ అమలుపరచుకోవాలి. అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీయొక్క, ప్రధానపార్టీ కమిటీలయొక్క, ముఖ్య పార్టీ కేంద్రములయొక్క నిర్ణయాలను తక్షణం అమలుపరచాలి.

• • •

రజనీ పామీదత్తును, బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీని విమర్శించినందుకుగా రణదివేపై చర్య తీసుకోవాలని (విదేశీ కమ్యూనిస్టు నేతలందరును విమర్శించిన భారత కమ్యూనిస్టులలో రణదివే ఒక్కడే కనుపిస్తున్నాడు) పార్టీ సభ్యులకు జారీచేసిన కేంద్రకమిటీలోని మూస్లిమ్ ఆంధ్రసభ్యుల స్టేట్‌మెంట్‌లో యీ క్రింది విధంగా చెప్పబడివుంది:

"ప్రారంభంనుండి మన పార్టీకి ఎంతో

**'విశ్వామిత్ర'**

బ్రిటీషు సమస్యలు, బ్రిటిష్‌పార్టీ కార్యకలాపాల్లో తల మునకగా పాల్గొంటూనే, ఇండియా సమస్యలు, ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ విషయాల్లో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆయన (పామీదత్తు) ఇండియానుగురించి తాను రచించిన గ్రంథములద్వారా ఇండియాపరిస్థితులకు మార్క్సిజం ఎట్లా వర్తింపచేయాలో విపులంగా మనకు బోధిస్తున్నారు.

"ఇండియా జాతీయ స్వాతంత్ర్యోద్యమం గురించి పామీదత్తు రచించిన 'నేటి భారతదేశం' ప్రామాణిక గ్రంథం. పార్టీ సభ్యులు నాయకులు ఆ గ్రంథాన్ని

ముస్లింలీగుఎడ మన పార్టీ అవలంబించిన తప్పుడు వైఖరిపై కామ్రేడ్ పామీదత్తు చేసిన విమర్శ, 1949 లో ఒక ఆంధ్రా కామ్రేడుకు పామీదత్తు వ్రాసిన హెచ్చరిక జాబులు...ఇట్లా అనేక క్లిష్టసమయాలలో బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ, కామ్రేడ్ పామీదత్తు మనల్ని సరిదిద్ది మార్గదర్శకులైన విషయం వినువీథికి చాటకుండా వారిని గురించి యిలాంటినిందాపూరిత ప్రచారానికి పూనుకోవడం తెలివిమాలినపని."

• • •

బుఖారెస్టునుండి ప్రచురింపబడే కామిన్‌ఫారమ్ (అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘం) పత్రిక ఫార్ ఏ లాస్టింగ్ పీస్, ఫార్ ఏ పీపుల్స్ డెమొక్రసీ, 27-1-1950 తేదీ సంచిక ద్వారా ఇండియన్ కమ్యూనిస్టుపార్టీకి కామిన్‌ఫారమ్ పంపిన ఆదేశంగురించి అదే డాక్య

## మాస్కో పంచమాంగదళంగా పనిజేస్తున్న వీరు, దేశశ్రేయస్సుకు ప్రమాదకరం!...

సహాయకారిగా వుండిన బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ, దానినాయకుడు రజనీ పామీదత్తుకు వ్యతిరేకంగా సాగిన నిందాప్రచారం శిఖరాలకెక్కింది. మార్క్సిజం గురించి, కమ్యూనిస్టు ట్రేడ్ యూనియన్ కార్యవిధానము గురించి మనకు ప్రథమ పాఠాలు నేర్పినది బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ. పెట్టపెందటి తన నాయకులలో నొకరిని యిండియాకుపంపి, అప్పటినుంచి మనకు రాజకీయ మార్గదర్శకత్వం (నాయకత్వం) వహిస్తున్నారు. రజనీ పామీదత్తు

శ్రద్ధగా చదవాలి. కాని ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం యీ విషయమై చేసిన కృషి అతి స్వల్పం. అది చేసిందంతా దుర్వ్యాఖ్యానము, అసందర్భపు ప్రేరణ. ఉదాహరణకు - పోలిట్‌బ్యూరో రూపొందించిన "వ్యవసాయ సమస్యలు" ........................ 1933 లో మనదేశ పార్టీ లేఖలు, 1936 లో దత్తు బ్రాడ్లీథీసెస్, సోవియట్ యూనియన్‌పై హిట్లరు దండయాత్రచేసినప్పుడు 1941లో బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ వ్రాసినజాబులు,

మెంటు యిలాగున చెప్పతున్నది:

"కామిన్‌ఫారమ్ పత్రిక సంపాదకీయం, పీకింగ్ మానిఫెస్టో, పీకింగ్ మహాసభలో కామ్రేడ్ లీషావోచి గావించిన ఉపన్యాసం, ఇండియా వలెనే వలసరాజ్యాలను గురించి సోవియట్ రష్యా కమ్యూనిస్టుపార్టీ నాయకులు వ్రాసిన వ్యాసములు కమ్యూనిస్టు సభ్యుల, కమిటీల కళ్లు తెరిపించినవి. పార్టీ చరిత్రలో ప్రప్రథమంగా భవిష్యత్తులో పార్టీ అనుసరించవలసిన రాజకీయ

(మిగతా 10 పేజీలో)

### శ్రీ వాకాటి వీరరాఘవరెడ్డిగారి సత్రం



4—1—55 తేదీ మద్రాసులో ముఖ్యమంత్రి శ్రీ కామరాజు నాడారుగారిచే ప్రారంభించబడనున్న శ్రీ వాకాటి వీరారెడ్డిగారి ధర్మశాల భవనం

# రైతు శ్రేయస్సుకు, గ్రామాభ్యుదయానికి పథకం

## కాంగ్రెస్ ఐక్యసంఘటన అభ్యుదయకర ఎన్నికల ప్రణాళిక

కాంగ్రెసు, లోక్, ప్రజాపార్టీల ఐక్య సంఘటన 25 సూత్రాలతో కూడిన ఎన్నికల ప్రణాళిక ప్రకటించబడింది. ప్రణాళిక అంశాలను సంక్షిప్తంగా దిగువ యిస్తున్నాము.

### యినాముల రద్దు

జమీందారీ రద్దుచట్టంలో మినహాయించబడ్డ అన్ని ఇనాములు రద్దు చేయబడును. జమీందారీ రద్దుచట్టం వచ్చినప్పటినుండి వివిధ కోర్టు తీర్పులవల్ల నష్టపడ్డవారికి న్యాయం కలుగజేయబడుతుంది.

### కౌలుదార్లకు రక్షణ

రైతుల క్రిందవున్న కౌలుదార్ల పరిస్థితులు అభివృద్ధికరచడానికి, వారికి తగిన రక్షణ కల్పించడానికి కౌలు కనీస కాలపరిమితి అయిదు నుండి పదిసంవత్సరాల వరకు నిర్ణయించబడుతుంది. వివిధ రకాల భూములకు కౌలు రేట్లు నిర్ణయించడంలో వ్యవసాయకుటుంబాలకు గిట్టుబాటు అయ్యేటట్లు చూడబడుతుంది.

### భూగరిష్ఠపరిమితి నిర్ణయం: వ్యవసాయకూలీలకు భూపంపకం

రైతుల భూములకు గరిష్ట పరిమితి నిర్ణయించబడి, ఆ పరిమితికి మించిన భూములు స్వాధీనం చేసుకోబడి, భూములులేని వ్యవసాయ కూలీలకు పంచబడతాయి.

### రైతులకు గిట్టుబాటు ధరలు అమ్మకపు సౌకర్యాలు

రైతుల పంటలకు, అందులో ముఖ్యమైన వాటికి గిట్టుబాటైన, సుస్థిరమైన ధరల నిర్ణయం కేంద్రప్రభుత్వ సహాయంతో చేయబడుతుంది. ఆంధ్రదేశంలో విశేషంగా ఉత్పత్తి అయ్యే వాణిజ్య పంటలకు సహకార సంఘాలు ప్రభుత్వ గిడ్డంగులద్వారా తగిన అమ్మకపు సౌకర్యం కల్గించబడును.

### కరువునుండి, వరదలనుండి రైతులకు రక్షణ

తగిన రక్షణ ఏర్పాట్లుచేయడంద్వారాను, పంటు రాష్ట్రవ్యాపితంగా భీమా విధిని పెంపొందించి, కరువు కాటకాల నివారణకు భీమా పథకం అమలు జరుపుట ద్వారా, ఆంధ్ర రైతాంగానికి, వరదల కరువు కాటకాలనుండి, వరదలనుండి రక్షణ కల్పించబడుతుంది.

గ్రామాలను సహకారోద్యమ విలసితం చేసే ఆదర్శం సాధించబడును. సర్వాధికార సమన్వితంగా పంచాయితీలు రూపొందించబడును. సహకారసంఘాలు సంస్కరించబడును.

### గ్రామాలకు విద్యుచ్ఛక్తి

గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ పనులకు, చిన్న పెద్ద పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడును.

### ప్రాజెక్టులు

నందికొండ, తుంగభద్ర ఎగువకాల్వ, వంశధార ప్రాజెక్టుల పని చురుకుగా సాగుటకు చర్యలు తీసుకోబడును. ఈ ప్రాజెక్టు ప్రాంతాలలోని రైతులు నీటి నిర్మాణానికి కొంత విరాళం యిచ్చునట్లు ప్రోత్సహించబడును. ఈ ప్రాజెక్టులు పూర్తిచేయుటకు అవసరమైన మొత్తం పూర్తిగా కేంద్రంనుండి కోరబడును. కృష్ణా గోదావరి మధ్యరకం యిరిగేషన్ స్కీము ప్రతిపాదనలకు ఒక మైనర్ యిరిగేషన్ స్కీము అమలు జరుపబడును.

*  *  *

> ఇనాములరద్దు - కౌలుదార్లకు రక్షణ - పేదలకు భూపంపకం - రైతులకు సౌకర్యాలు - ప్రభుత్వోద్యోగుల ఆర్థికస్థితి అభివృద్ధి - లంచగొండితన నిర్మూలన - కల్లుగీతవారికి వృత్తి - చేనేతకు ప్రోత్సాహం-హరిజన, వెనుకబడినవారిసంక్షేమం

*  *  *

### వ్యవసాయ కూలీలకు వేతనాల నిర్ణయం

వ్యవసాయ కూలీలకు, పంటల ధరలననుసరించి, కనీస వేతనాలు, కూలిరేట్లు నిర్ణయించబడి, అమలు జరుపబడును.

### మద్యనిషేధం

మద్యనిషేధ ఆశయం మహోన్నతమైనదని అంగీకరించబడింది. కాని అమలుజరుపుటలో కలిగిన అనుభవాలను పురస్కరించుకొని కొన్ని సవరణలు చేయబడును. రాష్ట్రంలోని గీతపని వారందరికి వెంటనే వృత్తి చూపబడును.

### చేనేతకు ప్రోత్సాహం

ధోవతులు, చీరల ఉత్పత్తిలో కొంత భాగం చేనేతకు కేటాయించడం ద్వారా, మొక్కుబడిగా చేనేత కార్మికులకు పని కల్పించబడుతుంది. ఈ పరిశ్రమకు అవసరమైన నూలు న్యాయమైన ధరకు సరఫరా చేయబడుతుంది. సహకార సంఘాలలో ఎక్కువమందిని చేర్పించి, వృత్తికి అన్ని సౌకర్యాలు కల్పించబడును.

ప్రభుత్వ అవసరాలకు చేనేతగుడ్డ కొనబడును. ఖద్దరు పరిశ్రమ అభివృద్ధికరచబడుతుంది. చిన్న నూలుయంత్రాలను యిండ్లలో అమర్చుకొని జీవించే సౌకర్యం కల్గించబడుతుంది.

### ఉపాధ్యాయులు

నిర్బంధ ప్రాథమికవిద్య, వయోజనుల నిరక్షరాస్యతా నిర్మూలనకు సత్వరం చర్యలు గైకొనబడుతాయి. వృత్తివిద్యావ్యాప్తి, సర్వార్థ సాధక హైస్కూళ్లద్వారా శాస్త్రీయ వ్యవసాయంలో శిక్షణ మున్నగు సంస్కరణలు చేబడతాయి.

ఉపాధ్యాయుల ఆర్థిక సాంఘిక ప్రతిపత్తి పెంపొందింపబడుతుంది.

### గ్రామాభ్యుదయం

వ్యవసాయకూలీలు, చేతివృత్తుల వారికి చాలగా యిండ్లస్థలాలు, యిండ్లు కట్టుకొనడానికి సౌకర్యాలు కల్గించబడును. ... హరిజన సంక్షేమం క్రింద ...

### హరిజన సంక్షేమం

హరిజన సంక్షేమం విషయంలో మరింత శ్రద్ధ వహించబడును. భూమి, వృత్తి, ఉద్యోగాల కవసరమైన విద్యాభివృద్ధిని త్వరితం చేయబడును. అస్పృశ్యతరమైన యితర అవర్ణులను తొలగించుటకు చట్టరీత్యా, యితర విధంగా చర్యలు తీసుకోబడును.

### వెనుకబడిన తరగతులు

సంఘంలో వెనుకబడిన తరగతుల ఆర్థిక, సాంఘిక, విద్యా, వృత్తి విషయాలలో అభివృద్ధి కృషి చేయబడును.

### లంచగొండితనం

లంచగొండితనాన్ని నిర్మూలించుటకు కఠినమైన చర్యలను తీవ్ర పద్ధతిలో తీసుకోబడును.

### అమ్మకపు పన్ను

అమ్మకంపన్ను విధింపు, వసూలును సక్రమపరచి, వ్యాపారస్థులకు కలుగుచున్న అనవసరపు చిక్కులు తొలగించబడును.

### ఉద్యోగాలు

ప్రభుత్వోద్యోగాల విషయంలో, సాంకేతిక ఉన్నతవిద్య విషయంలో సంఘములోని అన్నివర్గాలకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు, సమానావకాశాలు కల్పించబడును.

### కార్మిక చట్టం

కార్మికుల పరిహార చట్టాన్ని, జీతాల చెల్లింపు చట్టాన్ని, అవసరమైతే తగురీతి సవరించి, వ్యవసాయ కూలీలకు, రోడ్లు, కాలువల నిర్మాణంలో పాల్గొనే కార్మికులకు, మోటారు కార్మికులకు వర్తింపచేయబడును.

### గ్రామోద్యోగులు

గ్రామోద్యోగులు, నాన్‌గజెటెడ్ ఆఫీసర్ల ఉద్యోగ పరిస్థితుల అభివృద్ధికి చర్యలు తీసుకోబడును.

### మోటారు రవాణా

రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనద్వారా, సహకార పద్ధతిలోనూ, ఆర్థిక పరిపాలనము, అవినీతికి ఆస్కారంలేని రైతుల పద్ధతిలో మోటారు రవాణా సంస్కరించబడును. మోటారు రవాణా కార్మికులకు ప్రావిడెంటు ఫండు వగైరా సౌకర్యాలు కల్గించబడును.

### కార్మిక శ్రేయస్సు

పరస్పర సంప్రదింపుల ద్వారం పరిష్కరించడానికి కార్మిక వివాదాలు పరిష్కారవ్యవస్థ అభివృద్ధి చేయబడును.

సాంఘిక శాంతిని నెలకొల్పుటకు గ్రామ సేవకులు ఏర్పాటు చేయాగలరు.

పారిశ్రామిక కూలీల సౌకర్యాలకు గాను, వారి జీవనాభివృద్ధికి చర్యలు తీసుకోబడగలవు. కార్మికులు, రైతులు, చేతివృత్తులవారు తమ

8 వ పేజీలో

మించితరుణము! మించిపోవును!!
(ముగింపు 15-2-55 తేది)
మీ అదృష్టమును ఆహ్వానింపుడు
మొదటి బహుమతి రు. 700000/-
టిక్కెట్టు 1-కి రు. 14-0-0
డర్బీ లాటరీ
టిక్కెట్లు
ది హాస్పిటల్ ట్రస్టు 1940 లిమిటెడ్
(ఐర్లండు)వారి గ్రాండ్ నేషనల్,
డర్బీ, కేమ్ బ్రిడ్జి పెయర్లలో
మావద్ద టిక్కెట్లుకొని గెలుపొందినవారు
23-3-53 తేది ఓ.టి.టి. వెంకటకృష్ణయ్య,
స్టోన్‌హౌస్ పేట, నెల్లూరు రు. 1500/-
22-10-53 తేది సి. కరుణాకరన్,
సంతపేట, నెల్లూరు రు. 1500/-
29-5-54 తేది ఆర్. రామచంద్రయ్య,
ట్రంకురోడ్డు, నెల్లూరు రు. 22498/-
22-10-54 తేది రాచపూడి సుబ్బారావు,
ఆచారివీధి, నెల్లూరు రు. 5000/-
22-10-54 తేది చిన్న సుబ్రహ్మణ్యం,
సంతపేట, నెల్లూరు రు. 5000/-
టిక్కెట్లు కావలసినవారు క్రింది
అడ్రసులో పొందవచ్చును.
కోకా గోవిందరావు (బాబు)
10/85, ఆంజనేయస్వామివీధి,
సంతపేట - నెల్లూరు

To Our Customers & Patrons

*Happy New Year*

*With the best of good Wishes for health & happiness in the New Year*

**Venkatrama & Co.,**

*Publishers & Book Sellers*

TRUNK ROAD - NELLORE.

# 1937 నాటి ఉత్సాహం!

## పల్లెల యువకుల ప్రచారం

[illegible]

## సర్వేపల్లిలో కమ్యూనిస్టు అభ్యర్థి మార్పు

[illegible]

### ఉదయగిరి

[illegible]

### నందిపాడు

[illegible]

### కావలి

[illegible]

## ...ల్యూకు ఇవ్వనందుకు కాంగ్రెస్‌వర్గం అలక

[illegible]

### ఆత్మకూరు

[illegible]

## ఇప్పటివరకు నామినేషన్ వేసిన అభ్యర్థులు

[illegible]

**కందుకూరు**

1. దివి కొండయ్య (కాం. ప్ర. సం.)
2. సూరకరాజా సుబ్బారావు (స్వ)
3. ఆర్. వెంకయ్య (కమ్యూ)

**కనిగిరి**

1. కూరపాటి గాంధీపాదం (కాం. ప్ర. సం.)
2. జి. యల్లమందారెడ్డి (కమ్యూ)

**ఉదయగిరి**

షేక్ మౌలానాసాహెబు (కాం. ప్ర. సం.)

**నందిపాడు**

కె. వెంకటరెడ్డి (స్వ)

**కావలి**

అల్లంపాటి రామచంద్రారెడ్డి (కమ్యూ)

**ఆత్మకూరు**

1. బెజవాడ గోపాలరెడ్డి (కాం. ప్ర. సం.)
2. యం. శంకరయ్య (కమ్యూ)
3. జి. సి. కొండయ్య (స్వ)

**బుచ్చిరెడ్డిపాళెం**

1. బస్సారెడ్డి శంకరయ్య (కమ్యూ. జన.)
2. స్వర్ణ వేమయ్య (కమ్యూ. రిజర్వుడు)

**నెల్లూరు**

1. ఎ. సి. సుబ్బారెడ్డి (కాం. ప్ర. సం.)
2. పి. వి. రామచంద్రారెడ్డి (కమ్యూ)
3. ఖండవల్లి కృష్ణరావు (స్వ)
4. పైడా సుబ్బరామయ్య (జనసంఘం)
5. వేలూరు సుబ్బరాయుడు (పైడా సుబ్బరామయ్య గుర్తు నామినేషను)

**సర్వేపల్లి**

1. బెజవాడ గోపాలరెడ్డి (కాం. ప్ర. సం)
2. కోడూరు బాలకోటారెడ్డి (కమ్యూ)

**దర్శి**

1. [illegible] (కాం. ప్ర. సం)
2. [illegible] (కమ్యూ)

[illegible]

### కనిగిరి

పెద్దదిపోటీ, గాంధీ
సుద్దమైనమనిషి, చదువుశోభించెను; తా
దద్దరిల్లెడు యల్లమందయ
కద్దిలేదే జయంబు కలలోయనుచున్.

### కందుకూరు

[illegible]

నమస్తే
నేత్ర శిరోరోగములకు
భృంగామలక తైలం
పక్షవాతము - రక్తవాతము
కీళ్ళనొప్పులు మున్నగు
వాతవ్యాధులకు
క్షీరబల
రక్తపోటు - నిద్రాభంగం
శిరోభ్రమ - మనోదౌర్బల్యములకు
మహాత్రిఫలాది తైలం
డాక్టర్
సి. రామయ్యంగారు
కల్పశ్రమము
నెల్లూరు

















## టెండరు నోటీసు

కొత్తవంగల్లు పంచాయతీ, కోవూరు తాలూకా
నెల్లూరు జిల్లా.

19—1—1955 తేదీ ఉదయము 11 గంటల వరకు కొత్తవంగల్లు పంచాయతీ ఆఫీసులో ఈ దిగువ పనులకు చేసిన వారికల్లా దిగువ సూచించిన పనులకు సీలు చేసిన టెండర్లు స్వీకరించబడును. టెండరుతో పాటు ఎదురుగా చూపబడిన డిపాజిట్లు ఆఫీసులో చెల్లించి రశీదు జతపర్చవలయును. టెండరు అదే రోజు ఉదయం 11—30 గంటలకు తెరువబడును. యితర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

| పనివివరము: | ఎస్టిమేటు మొత్తం. | డిపాజిటు. |
|---|---|---|
| (1) ... వాగు కాల్వకు కల్వర్టు కట్టుట | 2500 | 125 |
| (2) పుచ్చవారి చేనువద్ద పుష్ప వాడు కాల్వకు కల్వర్టు కట్టుట | 2500 | 125 |
| (3) పుచ్చవాడి కాల్వకు కల్వర్టు కట్టు (...వారి చేనువద్ద) | 1700 | 85 |
| (4) ... కాలువకు కల్వర్టు కట్టుట | 1700 | 85 |

చక్కా - చినరామయ్య.
ప్రెసిడెంటు
పంచాయతీబోర్డు - కొత్తవంగల్లు.
27—12—54 తేదీ.

## కావలి డి॥ ము॥ కోర్టులో

O. P. No. 48 of 1954.

కండిపాటి సుబ్బరామిరెడ్డి —పిటీషనరు.

యీ కోర్టుఫైల్ అసలు నెం 328/1953 నం కేసు కండిపాటి కనకమ్మ, మారంరెడ్డి చినరాఘవ రెడ్డిమీద పొందబడిన డిక్రీ మొత్తం ఖర్చులు వగైరాలతో చెల్లుపోను నిల్వ రు. 655/- లు వడ్డీ పిటీషనరు రాబట్టుకొనుటకు వార్సు సర్టిఫికేటు ఇప్పించవలెనని పిటీషను దాఖలు చేసినందున 18—1—1955 తేదీ వాయిదా వేయబడియున్నది.

—యం. దశరథరామిరెడ్డి, పిటీషనరుప్లీడరు.


## శాంతి రసాయనం

ఓపని తీసించిన సమస్త చర్మ వ్యాధులు వారించి రక్తమును శుభ్రపరచును వేయును.

ఒక సీసా మందు రు. 5/- లు.

శ్రీ రామకృష్ణ ఆయుర్వేద వైద్యశాల
పప్పులవీధి, స్టోనుహౌస్‌పేట - నెల్లూరు
స్టాకిస్టులు:- ఆర్యన్ ఫార్మసీ — నెల్లూరు.



## పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)

(Trade Mark No. 154754)

మామందు అమోఘంగాపనిచేస్తుంది. అవ్యాధి నుండి మిమ్ములవిముక్తిచేస్తుంది. దిగులుపడ వలదు. వారం మందు రూ. 8—12—0 లు.

బొమ్మా జితేంద్ర
(బొమ్మా కేశవులు కుమారుడు)
నెల్లూరు



## యోగ రత్నాకరము

ఆయుర్వేదోక్తములు ... వచురచురించినది ప్రథమ - ద్వితీయసంపుటములు రు 13 లు. ఖర్చులు ప్రత్యేకము.

డాక్టర్ పేటూరు శ్రీనివాసాచార్యులు
దండువారివీధి — నెల్లూరు


## పల్లెటూళ్లు

# కలిగిరి రిజర్వాయరుక్రింద రెండవపకారు : రైతులసభ

కోవూరు తాలూకా యిరిగేషను సమావేశం 26 తేదీ కోవూరులో కలెక్టరు గారి అధ్యక్షతనజరిగింది. జిల్లాయింజనీరు, సంగం సబ్‌డివిజనల్ ఆఫీసరుగారలు. 1500 మంది రైతులు పాల్గొన్నారు.

సమావేశ ప్రారంభంలో జిల్లా యింజనీరుగారు, సదరన్ ఛానల్ పెండటిరెండు బ్లాకుల 15000 ఎకరాలకు రెండవపంటకు నీటినివ్వాలని ప్రభుత్వం యిద్దేశిస్తున్నదన్నారు. బ్లాకు పద్ధతి ననుసరించి రెండవ కారుకు నీరు వదలాలని శ్రీ బొమ్మా శేషురెడ్డిగారు సూచించారు. తర్వాత కమ్యూనిస్టు రైతుసంఘ అధ్యక్షుడు శ్రీ వి. జి. కె. రెడ్డి గారు మాట్లాడుతూ, పోయిన సంవత్సరం యిచ్చినవిధాను యీ సంవత్సరం బ్లాకుసిస్టం ప్రకారం ఇవ్వాలని, అక్టోబరు వర్షాలకు పాడైపోయిన కన్వేకుఛానల్ క్రింద వెనుకబడిన జాతులకిచ్చిన 1000 ఎకరాలకు నీరు సరఫరా చేయాలని సంపోయిన్నారు. స్వర్ణా వేమయ్యగారు కేనాల 3-వ బ్రాంచి కాల్వ క్రింద 250 ఎకరాలకు నీరు ఇవ్వాలన్నారు. ఈదఫా అయినా కొన గ్రామాలవారికి నీరు యివ్వాలని అలానిపాడు పుచ్చలపల్లి రమణారెడ్డిగారు విజ్ఞప్తిచేశారు. మరికొందరు మరికొన్ని సూచనలు చేశారు. —ఓ. వి.

* * *

### గండవరం రేడియో

పంచాయితీ రేడియోను, పత్రికలను గ్రామస్తులకు వుపయోగ పడేటట్లు చూడమంటాడు గ్రామస్తులొకరు. శ్రీనివాసులు రెడ్డిగారూ! ఆ వేమిటో చూడండయ్యా.

* * *

విద్యార్థులకే విద్యార్థులకోసం ఏర్పడిన హైస్కూలు లో డి యీ వుపాధ్యాయుల పరివారు వుపయోగపడుతున్నది పంచాయితీ యీ రాజ్యాన్ని మిగతా అస్వాదించడానికి విద్యార్థులకిచ్చే శిక్షణ కార్యక్రమాలైనా ముఖ్యమైనవిగా చేయాలి!

పత్రికలనూడా స్కూలుకిచ్చే బద్ధులుగాని, వుపాధ్యాయులు యింద్దరో లేరు మరి సంఘం గా ఉన్నవాటికి గారు!

—ఒక విద్యార్థి

* * *

### కనిగిరి కమ్యూనిస్టు అధ్యక్షుడు

గ్రామంలోని పంచాయితీ స్తంభాలన్నిటికి కట్టివున్న ఎలక్ట్రిసిటీ వైరుమార్చిరబీకి, ఏకో ఒక స్తంభానికి కాంగ్రెసుజెండాను కట్టి రానిని తీయించేదరకు నిర్ణయించారు. తీయించే వారు ఏ రాజకీయపార్టీ జెండాలేదన్నీ సబ్బుగా వుండడు. ... కమ్యూనిస్టుపార్టీ ... ... ... ... ... ... ... ... ... ... ... జిల్లా పంచాయితీ ఆఫీసరు గారి ... ...

విచారించవలెను. —పోతన

* * *

### జన్నవాడ ఆలయంలో దొంగతనం

మల్లికార్జునస్వామివారి గర్భాలయంలో ... ... ... 17 తేదీ ... దొంగతనం జరిగింది. పోలీసు రిపోర్టు ఇవ్వబడింది. కాని ... ... ... పోలీసు ... ... ... ...

* * *

### సైదాపురంసభ

26 తేదీ పంచాయతీబోర్డు ... శ్రీ ... సుబ్బారెడ్డిగారి అధ్యక్షత జరిగినసభలో, తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ... రాజగోపాల్, ... ... కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ ... ... ... స్వామిరెడ్డి, ... ... ... కాంగ్రెస్ అభ్యర్థులకు ... ... ... చించబడింది.

* * *

### ఇనమడుగు గ్రామ కాంగ్రెస్ సేవాసంఘం

24 తేదీ గ్రామ కాంగ్రెసు సేవా సంఘం స్థాపించబడింది. ... ... ... ... ఈ సేవాసంఘానికి చెందిన 400 మంది 26 తేదీ ... ... ... ... ... ... ... ... ... కోవూరు తాలూకాలో ప్రతి గ్రా... ... ... ... కాంగ్రెసు అభ్యర్థులకు ... ... ...

### ఎన్నికల పరిణామాలు
(5 వ పేజీ తరువాయి)

... ... ... ... ...

### బంజర్ల పంపకం

... ... ... ... ... ... ... ... ...

### వైద్యసౌకర్యం

... ... ... ...

### గ్రంధాలయప్రచారం

... ... ... ...

